**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ.26 -11-2021.**

# విజయవాడ నగర పోలీసు అర్థ వార్షిక నేర సమీక్ష నివేదిక

ది.15.06.2020న శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు శ్రీ ద్వారకా తిరుమల రావు ఐ.పి.ఎస్. వారి వద్ద నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గా భాధ్యతలు స్వీకరించినారు.

ది.15.06.2020వ తేది నుండి ది.26.11.2021 వరకు విజయవాడ నగరంలో శాంతి భద్రతలు, క్రైం, ట్రాఫిక్ మరియు ఇతర విభాగాల యొక్క పురోగతిని మరియు భవిష్యత్తులో తీసుకోవల్సిన చర్యలపైన ది.26.11.2021వ తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు అర్ధవార్షిక నేర సమీక్ష విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు నిర్వహించినారు. సదరు సమీక్షకు నగరంలోని అన్ని విభాగాల యొక్క పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు విజయవాడ నగర పోలీసు కమీషనర్‌గా భాధ్యతలు స్వీకరించిన రోజు నుండి ఈ రోజువరకు ప్రజలకు, సిబ్బందికి మరియు అధికారులకు అన్ని వేళళా అందుబాటులో ఉండి, వారికి మార్గదర్శకం చేస్తూ నగరంలో అనేక వినూత్నమైన మార్పులను శ్రీకారం చుట్టారు.

## కోవిడ్ -19:

విజయవాడ నగర పోలీసులు కోవిడ్ మహ్మారిని కట్టడి చేయడంలోను, ప్రజలను దాని బారి నుండి కాపాడుటలోను, విశేషమైన కృషి చేసినారు. అలా వారి సేవలలో కరోనా ఒకటో తరంగంలో 414 మంది, రెండో తరంగంలో 538 మంది, వెరసి **952** మంది పోలీసులకు ఈ వ్యాధి సోకటం జరిగినది. వారిలో ఒకటో తరంగంలో 82 మంది రెండో తరంగంలో 62 మంది వెరసి **142** మంది వివిధ ఆసుపత్రుల యందు చికిత్స పొంది కోవిడ్ వారియర్‌లుగా విజయం సాధించినారు. ప్రజాసేవలో దురదృష్టవశాత్తు **10** మంది మా పోలీసు సహోదరులు కోవిడ్ మహమ్మారి కోరలకు బలి అగుట జరిగింది. కోవిడ్ కష్టకాలంలో పోలీసులు ముందుండి వైద్యబృందాలకు సహాయ సహకారాలు అందించి కట్టడిచేయడంలో సహకరించారు. ముఖ్యంగా రెండవ తరంగంలో ఆక్సిజన్ సరఫరా సకాలంలో సహకరించి ఎంతోమంది కోవిడ్ బాధితుల ప్రాణాలను కాపాడటం జరిగింది.

### ✯ కోవిడ్ -19:- ముందస్తు చర్యలు:-

మా శాఖలో సిబ్బందిని కోవిడ్ బారినుండి కాపాడుటకు గాను వారికి సుమారు **రూ.52,50,015/-** నగదు విలువ చేయు శానిటైజెర్స్, మాస్కులు, చేతి గ్లౌజులు, హ్యాండ్‌వాష్‌లు, మందులు, సేఫ్ టన్నేల్స్, ఫాగ్ మిషన్స్‌లను కోవిడ్ యొక్క రెండు తరంగాల యందు ఇచ్చి వారిని కొవిడ్ బారినుండి కాపాడుకొనుటకు ప్రయత్నం జరిగింది.

### ✯ పోలీసు కుటుంబాలకు కరోనా సోకకుండా తీసుకున్న జాగ్రత్తలు:-

⇨ పోలీసు కుటుంబ వివరాలతో ఒక సంక్షేమ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారికి కరోనా గురించి ముందస్తు జాగ్రత్తలను తీసుకోనుట జరిగినది.

**(మిగతాది...2వ పేజిలో...)**

- ⇨ సుమారు **రూ. 24,33,334/-** నగదు విలువచేసే కిరాణా సరుకులు, కూరగాయలు, పండ్లు మరియు కరోనా నిర్మూలన ఔషదాలను **952** పోలీస్ కుటుంబాలకు సరఫరాచేసి కొవిడ్ బారినుండి కాపాడుకొనుటకు ప్రయత్నం జరిగింది.
- ⇨ కరోనా బారిన పడిన పోలీసు సిబ్బందిని రోజూ దూరశ్రవణ అవగాహన ద్వారా నిష్ణాతులైన వైద్యుల ద్వారా అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది.
- ⇨ పోలీసు సిబ్బంది కొరకు ఒక **పోలీసు అంబులెన్సును** తగు వైద్య సిబ్బందితో ఎల్లవేళలా అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేయడం జరిగినది.
- ⇨ పోలీసు మెడికేర్ సెంటర్ నందు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు నలుగురు వైద్య సిబ్బందిగా విధులు నిర్వహించుటకు నలుగురు హోంగార్డులను ఎంపిక చేయడమైనది.
- ⇨ పోలీసు మెడికేర్ సెంటర్ నందు మహిళలకోసం ప్రత్యేకంగా మహిళా వైద్య నిపుణురాలిని ఎంపిక చేయడమైనది.
- ⇨ నిష్ణాతులైన డాక్టర్లచే దీర్ఘకాలిక వ్యాదుల ద్వారా ఇబ్బందులు పడుతున్న పోలీసు సిబ్బందికి మరియు గర్భిణీ పోలీసు సిబ్బందికి దూర శ్రవణ అవగాహన ద్వారా కొవిడ్ రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది.
- ⇨ పోలీసు మెడికేర్ సెంటర్ నందు ప్రతిరోజు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.
- ⇨ పోలీసు సిబ్బంది అందరికి కోవిడ్ ఇన్సూరెన్స్ చేయడము జరిగింది.
- ⇨ విజయవాడ పోలీసు విభాగంలో కోవిడ్ బారిన పడిన **543** మంది ఐ.సి.ఐ.సి.ఐ లంబర్డ్ ఇన్సూరెన్స్ ద్వారా సుమారు **రూ. 1,33,50,000/-** నగదును పోందియున్నారు.
- ⇨ వివిధ ఆసుపత్రులలో ప్రాణవాయువు యొక్క సరఫరాను నిరంతరం జరిగేటట్టుగా చేసి దానికి సంబందించిన సరఫరా మరియు ట్రాఫిక్ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కారం చేసి కరోనా శోకిన బాధితులందరికి ప్రాణవాయువు సకాలంలో అందేటట్లుగా విజయవాడ పోలీసు వారు తగు చర్యలు తీసుకున్నారు.
- ⇨ విజయవాడ నగరంలో మొత్తం రెండు తరంగాలకుగాను 3,742 మంది ప్రజలకు కొవిడ్ సోకింది.

## ✯ కోవిడ్ ఎన్‌ఫోర్స్ మెంటు:-

- ⇨ కోవిడ్ ఎన్‌ఫోర్స్‌మెంటులో బాగంగా కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై 3442 కేసులు నమోదు చేసి 12,335 మందిని అరెస్టు చేయడం జరిగింది.
- ⇨ కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించిన 1124 షాపులపై 1049 కేసులు నమోదు చేయడమైనది.
- ⇨ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై 1641 కేసులు నమోదు చేసి 7976 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.
- ⇨ కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించి మాస్కులు దరించకుండా రోడ్లపై తిరుగుతున్న 50,321 మందిని గుర్తించి వారిపై రూ. 55,46,240/- అపరాద రుసుం వసూలు చేయడం జరిగింది.
- ⇨ పోలీసులు, రెవిన్యూ మరియు మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించి మాస్కులు దరించకుండా రోడ్లపై తిరుగుతున్న 19,647 మందిని గుర్తించి వారిపై రూ. 19,89,970/- మరియు షాపులపై 4,323 కేసులు నమోదు చేసి రూ. 9,18,450/- అపరాద రుసుం వసూలు చేయడం జరిగింది.

**(మిగతాది... 3వ పేజిలో...)**

## గంజాయిపై ఉక్కుపాదం:

విజయవాడ నగరంలో గంజాయి అక్రమ రవాణా మరియు వాడకాన్ని అరికట్టడానికి నగర పోలీస్ కమీషనర్ గారు కట్టుదిట్టమైన ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరిగింది. గంజాయి అక్రమ రవాణా కేసులలో ఆది మరియు అంతిమ సంబంధాలను గుర్తించుట, వాటిని కూలంకుషంగా దర్యాప్తు చేసి సంబంధిత నిందితులను సకాలంలో అరెస్టు చేయుట వలన రవాణా వలయాన్ని ఛేధించి గంజాయి అక్రమ సరఫరాను అరికట్టడం జరిగింది.

మొత్తం **211** కేసులు నమోదు చేసి, **రూ.5,62,21,900/-** విలువ గలిగిన **5622.19 కేజీల** గంజాయిని, దానిని రవాణా చేసే **76** వాహనాలను, మరియు నిందితుల వద్ద నుండి **రూ.9,86,100/-** నగదును సీజ్ చేసి **458** మందిని అరెస్టు చేయడం జరిగింది. ముద్దాయిలపై ఎన్.డి.పి.ఎస్. యాక్టు కేసులు నమోదు చేయడం జరిగింది.

- ⇨ గంజాయి సేవించే వ్యక్తులపై **621** కేసులు నమోదు చేయడం జరిగింది
- ⇨ గంజాయి మత్తుకు బానిసైన వ్యక్తులకు **81** వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.
- ⇨ అవగాహనా కార్యక్రమాల ద్వారా **59** కళాశాలలోని విద్యార్థులకు గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది.
- ⇨ చేరువా వాహనం ద్వారా విజయవాడ నగరంలోని **96** ప్రదేశాలలో గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాల గురించి అవగాహనా కార్యకమాలు ప్రచారం చేయడం జరిగింది.

## అక్రమ మద్యంపై దాడులు:-

విజయవాడ నగరంలో మద్యం అక్రమ రవాణా మరియు వాడకాన్ని అరికట్టడానికి నగర పోలీస్ కమీషనర్ గారు కట్టుదిట్టమైన ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరిగింది. మద్యం అక్రమ రవాణా కేసులలో ఆది మరియు అంతిమ సంబంధాలను గుర్తించుట, వాటిని కూలంకుషంగా దర్యాప్తు చేసి సంబంధిత నిందితులను సకాలంలో అరెస్టు చేయుట వలన రవాణా వలయాన్ని ఛేధించి మద్యం అక్రమ సరఫరాను అరికట్టడం జరిగింది.

మొత్తం **1468** కేసులు నమోదు చేసి, **రూ.4,31,54,860/-** విలువ గలిగిన **1,19,343** మద్యం బాటిళ్ళను, వాటిని రవాణా చేసే **1016** వాహనాలను స్వాధీనం చేసుకుని **2,766** మందిని అరెస్టు చేయడం జరిగింది.

- ⇨ స్వాదీనం చేసుకున్న వాహనాలలో **205** వాహనాలను బహిరంగ వేలం వేయడం జరిగింది. వీటిల్లో **120** వాహనాలు అమ్ముడుపోగా వాటిద్వారా **రూ.52,55,369/-** నగదు రావడం జరిగింది.

## నిషేధిత గుట్కా రవాణా మరియు వినియోగంపై పోలీసు పంజా:-

విజయవాడ నగరంలో నిషేధిత గుట్కా అక్రమ రవాణా మరియు వాడకాన్ని అరికట్టడానికి నగర పోలీస్ కమీషనర్ గారు కట్టుదిట్టమైన ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరిగింది. నిషేధిత గుట్కా అక్రమ రవాణా కేసులలో ఆది మరియు అంతిమ సంబంధాలను గుర్తించుట, వాటిని కూలంకుషంగా దర్యాప్తు చేసి సంబంధిత నిందితులను సకాలంలో అరెస్టు చేయుట వలన రవాణా వలయాన్ని ఛేధించి నిషేధిత గుట్కా సరఫరాను అరికట్టడం జరిగింది.

మొత్తం **338** కేసులు నమోదు చేసి, **రూ.5,60,01,781/-** విలువ గలిగిన **64,61,965** నిషేధిత గుట్కా ప్యాకెట్లను, వాటిని రవాణా చేసే **38** వాహనాలను స్వాధీనం చేసుకుని **528** మందిని అరెస్టు చేయడం జరిగింది.

**(మిగతాది...4వ పేజిలో...)**

## దిశా ప్రాజెక్ట్ :-

మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా సాధికారత మరియు వారి యొక్క భద్రతను పెంచే దిశ కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీసులు విజయవాడ నగర నలుమూలల మహిళల యందు అవగాహన పెరిగే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

- ➡ అతివలకు సంబందించిన కేసులను నమొదు చేయుట మరియు దర్యాప్తు చేయుటకు దిశా పోలీస్ స్టేషన్‌ను ది.08.03.2020 న ప్రారంబించడం జరిగినది. సదరు దిశ పోలీస్ స్టేషన్ ద్వారా ఇప్పటి వరకు **434** క్రిమినల్ కేసులను నమొదుచేసి వాటిని వేగవంతంగా దర్యాప్తు చేసి సదరు బాధిత మహిలలకు సత్వర న్యాయం మరియు భద్రత కల్గించడం జరిగింది.
- ➡ మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కొరకు ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను విజయవాడ నగర పోలీసులు నగరంలోని మహిళలకు దిశా యాప్ వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించి వారి ద్వారా **5,66,299** డౌన్‌లోడ్స్ చేయించడం జరిగింది.
- ➡ సదరు దిశా ఎస్.ఓ.ఎస్ యాప్ ద్వారా **473** వచ్చిన కాల్స్‌ను త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. అలాగే **98** ఫిర్యాదులను ఎఫ్.ఐ.ఆర్‌లు గా నమోదు చేయడం జరిగింది.

## ఎస్‌సి/ఎస్‌టి కేసులు :-

పీడిత భాధిత దళిత వర్గాల రక్షణకు, అభ్యూనతికి రాజ్యంగం ద్వారా కల్పించిన రక్షణ మరియు భద్రత వీలు కల్పించే ఎస్ సి.ఎస్ టి అట్రాసిటీ ప్రివెన్షన్ యాక్ట్ 1989 కేసుల యందు విజయవాడ నగరంలో విప్లవాత్మక మైన మార్పులు చేపట్టడం జరిగింది.

- ➡ విచక్షణ, తారతమ్యం లేని ఎఫ్.ఐ.ఆర్. రిజిస్ట్రేషన్స్ జరిగేటట్లు చూడటం
- ➡ నేరం జరిగిన వెంటనే కాలాతీతం కాకుండా ఎఫ్.ఐ.ఆర్.ను రిజిస్ట్రేషన్స్ చేయించడం.
- ➡ నేర పరిశోదనలో సాక్షుల విచారణ త్వరితగతిని 60 రోజులలోగా పరిశోదన పూర్తి చేయుట, కోర్టు యందు చార్జ్ షీట్ దాఖలు చేయించడం.
- ➡ బాధితులకు చట్టంలో చెప్పబడిన సమయంలోగా పరిహారం అందేటట్లు చేయడం మరియు వారిని ఆదుకోవడం.
- ➡ ఎస్ సి.ఎస్ టి. కేసుల కోర్టు విచారణ జరుగు సమయంలో పోలీసు పరంగా తీసుకోనవల్సిన చర్యలను సమర్థవంతంగా చేయడం జరిగింది.
- ➡ నగరంలో ఎస్‌సి/ఎస్‌టి కేసులు **85** నమోదు అవ్వగా వాటిల్లో **75** కేసులలో దర్యప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగింది. పైన తెలిపిన 75 కేసులలో ఇప్పటివరకు **38** కేసులకు చార్జ్‌షీట్‌లను సకాలంలో వేయడం జరిగింది,

## ☆ పోక్సో కేసులు:-

నగరంలో పోక్సో కేసులు 64 నమోదు అవ్వగా వాటిల్లో 56 కేసులలో నిందితులను అరెస్టు చేయడం జరిగింది. పైన తెలిపిన 56 కేసులలో 36 కేసులకు సంబందించి చార్జ్‌షీట్‌లను సకాలంలో వేయడం జరిగింది.

**(మిగతాది...5వ పేజిలో...)**

## శాంతి భద్రతల విభాగంలో నమోదైన కేసులు:-

నగరంలో శాంతి భద్రతల విభాగంలో సంచలనం కల్గించిన హత్యకేసులలో అన్నింటి యందు విజయవాడ పోలీసువారు ప్రత్యేకమైన శ్రద్ధతో ధర్యాప్తు చేసి వాటిని చేదించడం జరిగినది.

నగరంలో జరిగిన హత్యలు - **46,** వాటిల్లో చేధించిన కేసులు-**41**, మరియు నగరంలో నమోదుకాబడిన శారీరక సంబందిత కేసులు **-11,925**.

### ✮ హత్యకు సంబందించిన కేసులలో ముఖ్యమైనవి:-

- ⇨ మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన దివ్యతేజశ్వినీ హత్య కేసు:- నిందితుడు నాగేంద్రబాబు దివ్యతేజశ్వినీ (20) అను మహిళను ప్రేమించి ఆమె సదరు ప్రేమను నిరాకరించిన సందర్బంలో ఆమె ఒంటరిగా ఇంటిలో ఉన్న సమయంలో ఇంటిలోకి ప్రవేశించి హత్య చేయడం జరిగింది. ఈ కేసులో హతురాలు దళిత మహిళ అగుట వలన సదరు హత్య యందు సరైన జాడలు లేకపోవుట వలన ఈ కేసు నగరంలో సంచలనం కల్గించింది. ఈ కేసులో నిందితుడిని సకాలంలో అరెస్టు చేసి చార్జ్‌షీట్ వేయండం జరిగింది.
- ⇨ మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన రాహుల్ హత్య కేసు:- హతుడు మరియు నిందితులకు మద్య ఉన్న వ్యాపారలావాదేవిలలో వచ్చిన విభేదాల కారణంగా హతుడు రాహుల్ ను నిందితులైన కోరాడ విజయ్‌కుమార్ మరియు 12 మంది కలిసి హత్యచేయడం జరిగింది. నిందితులను సకాలంలో అరెస్టు చేయడం జరిగింది.
- ⇨ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన మహిళపై జరిగిన మానభంగం మరియు హత్య కేసు:- హతురాలు ఫాతిమాను మాయమాటలతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిందితుడు మహ్మద్ వాసిఫ్ ఉత్తరప్రదేశ్‌కు తీసుకువెళ్ళి అక్కడ ఆమెను మానభంగం చేసి యమునా నదిలో పడవేసి హత్య చేసినాడు. ఈ కేసులో నిందితులను సకాలంలో అరెస్టు చేయడం జరిగింది.

## క్రైం సంబందిత కేసులు:-

విజయవాడ నగరంలో **1232** క్రైం సంబందిత కేసులు నమొదుకాగా వాటిలో **రూ.13,13,07,749./-** విలువైన ఆస్థులు చోరీ కాబడగా వాటిల్లో నిందితులను అరెస్టు చేసి **రూ.8,63,53,722./-** విలువైన చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్న శాతం **77.58%** మరియు కేసులు చేధించిన శాతం **62%.**

### ✮ క్రైం సంబందించిన కేసులలో కొన్ని ముఖ్యమైనవి:-

- ⇨ పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిదిలో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వారిని హత్య చేసి వారి వద్ద ఉన్న బంగారపు వస్తువులను చోరిచేసే నిందితులను విజయవాడ నగర పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసి కేవలం రెండు నెలల కాలంలో జరిగిన **5** హత్యకేసులను (కంచికచర్ల పి.యస్ పరిదిలోని జంట హత్యల కేసుతో సహా) చేధించడం జరిగింది. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేయడం ద్వారా వీరు భవిష్యత్తులో చేయబోయే 12 హత్య మరియు దోపిడీ కేసులను నివారించడం జరిగినది.
- ⇨ నున్న పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన వృద్ధ మహిళను హత్య చేసి సోత్తు చోరీ చేసిన కేసులో నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసి కేసును చేధించడం జరిగింది.
- ⇨ ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో షోరుంలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 50 లక్షల విలువైన చోరిసోత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**(మిగతాది...6 వ పేజిలో...)**

- ⇨ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో శ్రీ దుర్గామళ్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని వెండి రథంకు ఉండే వెండి సింహాల చోరీ కేసులలో నిందితులను అరెస్టు చేసి చోరీకాబడిన వెండిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.
- ⇨ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో బాధితుడి షాపులో పనిచేసే వ్యక్తి బాధితుడి ఇంటిలోకి వెళ్లి బంగారం వెండి మరియు నగదు మొత్తం కలిపి సుమారు 4 కోట్లు విలువైన చోరి సోత్తును దొంగిలించి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తనను కట్టేసి దొంగిలించినట్లు కదను అల్లిన నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితునికి రెండు సంవత్సరాల కాలం జైలు శిక్ష వేయడం జరిగింది.
- ⇨ మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన దొంగతనం కేసులలో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 44 లక్షల రూపాయల విలువైన చోరిసోత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.
- ⇨ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన పనిచేసే వ్యక్తి చేసిన దొంగతనం కేసులలో నిందితుడిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 4.5 కోట్ల రూపాయల విలువైన చోరిసోత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.
- ⇨ నున్న పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన తుపాకితో బెదిరించి హత్య మరియు దోపిడి కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన తుపాకి మరియు దోపిడీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్:-

విజయవాడ నగరంలో శాంతిభద్రతలను అదుపు చేయడం అలాగే ట్రాఫిక్ సంబందిత నేరాలను నియంత్రిచుటకు గాను ఈ క్రింది చెప్పబడిన చిల్లర నేరాలను నమోదుచేయడం జరిగింది.

- ⇨ నమోదుకాబడిన చిల్లర నేరాల సంఖ్య - 37,176.
- ⇨ జూద సంబందిత నేరాలు - 660
- ⇨ జూద సంబందిత నేరాలలో స్వాదీనం చేసుకున్న నగదు - రూ.1,04,04,596/-
- ⇨ మోటారు వాహనాల చట్టం క్రింద నమోదు కాబడిన నేరాలు- 10,60,959
- ⇨ మోటారు వాహనాల చట్టం క్రింద విధించిన జరిమానా - రూ.18,14,41,595/-

## బ్లేడ్ బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట:-

విజయవాడ నగరం పలు ప్రాంతాలకు అభివృద్ధి చెందిన వాణిజ్య మరియు విద్యాకేంద్రంగా విరాజిల్లుట వలన ఇతర ప్రాంతాలలో కుటుంబ విచ్ఛిన్నత మరియు సాంఘిక అసమానతల కారణంగా బ్లేడ్ బ్యాచ్‌గా పిలువబడే ప్రజలను దోచుకునే సంస్కృతి ఉన్న నేరస్థులను గుర్తించడం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం, వారి ఆగడాలను అడ్డుకట్టు వేయుటకు వారిపై రౌడీషీట్స్ మరియు గుమాని షీట్స్‌లను తెరుచుట వారిలో ప్రజాశాంతికి తరచుగా విఘ్నాలు కల్గించే వారిని నగర బహిష్కరణ చేయడం జరిగినది.

### ☆ రౌడీషీటర్స్:-

నగరంలో ప్రజలు నిశ్చింతగా శాంతి భద్రతల రక్షణ యొక్క పూర్ణఫలాలను అనుభవించవలెనన్న అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపి నగరంలో శాంతిని సామాన్య ప్రజల యొక్క అనుభవానికి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న రౌడీషీటర్స్ యొక్క దుశ్చర్యలుపై 398 కేసులు నమోదు చేసి, **118** మందిపై కొత్త రౌడీషీట్స్‌లను తెరవడం జరిగినది. వివిధ నేరాలు చేసే వారిపై మరియు చెడు ప్రవర్తన కలిగిన వారిపై మొత్తం **618** హిష్టరీ షీట్‌లను తెరవడం జరిగింది. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వ్యక్తులపై 107 సి.ఆర్.పిసి. క్రింద **15** కేసులు

**(మిగతాది...7వ పేజిలో...)**

నమోదు చేసి **190** మందిని అరెస్టు చేయడం జరిగింది. అదే విధంగా 110 సి.ఆర్.పిసి. క్రింద **1192** కేసులు నమోదు చేసి **3698** మందిని అరెస్టు చేయడం జరిగింది.

**✯ నగర బహిష్కరణ:-**

శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపేందుకు మునుపెన్నడు లేని విధంగా నగరంలో ప్రమాద భరితమైన **18 మంది** రౌడీషీటర్లపై నగర బహిష్కరణ చేయడం జరిగింది.

## ప్రార్థనా స్థలాలు:-

ది.17.09.2020 నుండి ది.16.10.2021 మధ్య కాలంలో ప్రార్థనా స్థలాలపై మన రాష్ట్రంలో కొన్ని అసాంఘిక శక్తులు దాడులు చేసి సదరు దాడుల వలన ఆ ప్రార్థనా స్థలాల యొక్క పూర్వ వైభవాని చాటిచెప్పె శిల్పకళావైభవాన్ని నాశనం చేయడం అలాగే ప్రజలు భక్తితో సమర్పించిన విరాళాలు, కానుకలను ప్రార్థనా స్థలాల నుండి తస్కరించడం జరిగింది. నగరంలో **19 కేసులు** నమోదు అవ్వగా **10 కేసులను** చేదించడం జరిగింది. ఈ విషయంలో విజయవాడ నగరంలో పటిష్టమైన పోలీసు బీటు మరియు పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి మతాల మధ్య వైషమ్యం కలుగకుండా పటిష్టమైన చర్యలను తీసుకుని సదరు కేసులను త్వరితగతిలో చేధించి నిందితులను అరెస్టు చేసి తస్కరించబడిన సొమ్మును స్వాదీనం చేసుకోనుట జరిగినది.

## ఎన్నికలు :-

విజయవాడ నగరంలో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, యంపిటీసి, జెడ్.పి.టీసి, ఉయ్యూరు నగర పంచాయితీ, కొండపల్లి నగర పంచాయితీ ఎన్నికలు మరియు కౌంటింగ్‌లలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలయొక్క అభిమానాన్ని చూరగొనడం జరిగింది.

## పండుగలు మరియు జాతరలు :-

విజయవాడ నగరంలో అతిముఖ్యమైన దసరా, భవానీ దీక్షా విరమణ, గుణదల మేరిమాత ఉత్సవాలు, జోసఫ్ తంబి తిరునాళ్ళు, శివరాత్రి ఉత్సవాలు, ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరున్నాళ్ళు వంటి పండుగలు మరియు జాతర్లలో ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ప్రముఖుల కార్యక్రమాలు మరియు వారి భద్రత :-

అబివృద్ధి చెందుతున్న విజయవాడ నగరంలో చాలా మంది ప్రముఖులు వారి నివాసాలను విజయవాడ నగరంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ప్రముఖుల యొక్క వ్యక్తిగత భద్రత మరియు వారి రాకపోకలకు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

**(మిగతాది...8వ పేజిలో...)**

ఈ క్రమంలో విజయవాడ నగరంలో వివిధ ప్రముఖులకు సంబందించిన పలు కార్యక్రమాలలో కూడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, కార్యక్రమాలలో ప్రజలకు మరియు ప్రముఖులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోని బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు మరియు వివిధ కార్యక్రమాలు :-

విజయవాడ నగరంలో ప్రముఖుల యొక్క నివాసాలు మరియు కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనడం వలన వివిద ప్రజా సంక్షేమ మరియు ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్రమాలైన దర్నాలు మరియు రాస్తారోకోల రూపంలో ప్రజలు తమ భావనలను వ్యక్తికరించడం వంటి కార్యక్రమాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి, నగరంలో శాంతి భద్రతలకు మరియు ట్రాఫిక్ ఎటువంటి విఘాతం కలుగకుండా పలు జాగ్రత్తలు తీసుకుని ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

- ⇨ విజయవాడ నగరంలో జరిగిన ధర్నాలు – 415
- ⇨ ర్యాలీలు – 40
- ⇨ రాస్తారోకోలు – 15

## ఉత్తమ నేర చేధనకు ఏ.బి.సి.డి అవార్డులు :-

మన రాష్ట్రంలో నేర పరిశోధనలో విశేష ప్రతిభ కనపరిచి జఠిలమైన సంచనాత్మకమైన కేసులను చేధించడంలో అత్యంత విశేష ప్రతిభను కనపరిచిన పరిశోధన అధికార్లకు మన రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పోలీసు శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్., వారి చేతులమీదుగా ప్రధానం చేయబడే **ఏ.బి.సి.డి (AWARD FOR BEST IN CRIME DETECTION) అవార్డుల** విషయంలో విజయవాడ పోలీసువారు మునుపెన్నడూ లేనివిధంగా విజయకేతనం ఎగురవేశారు. అవార్డులు ప్రధానం చేయు మూడు క్వార్టర్స్ యందు రాష్ట్రంలో ఉన్న వివిధ పోలీసు జిల్లా మరియు అర్బన్ విభాగాలు కలిసి 12 అవార్డులు పొందగా ఒక విజయవాడ నగర పోలీసు వారు మాత్రము 3 అవార్డులు దక్కించుకోవడం జరిగింది. సదరు అవార్డుల యందు పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో చేధించిన 5 వృద్ద మహిళల దోపిడి మరియు హత్య కేసులలో ప్రధమశ్రేణి అవార్డును, ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేధించిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల వెండి సింహముల చోరీ కేసులో ప్రధమశ్రేణి అవార్డును మరియు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో చేధించిన ఒంటరి మహిళ యొక్క దోపిడి మరియు హత్యకేసులో ప్రోత్సాహక అవార్డును దక్కించుకొనుటను బట్టి విజయవాడ పోలీసు అధికారుల మరియు సిబ్బంది యొక్క ఘనతను చెప్పకనే చెప్పుచున్నది.

---xxx---